నమస్తే తెలంగాణ



ఆసిఫాబాద్ : ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు



ఆసిఫాబాద్ : ఎన్నికల రిటర్నింగ్ అధికారి చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి



ఆసిఫాబాద్ : విజయ సంకేతం చూపుతున్న ఆత్రం సక్కు, నాయకులు

# విజయోత్సవ సంబురాలు

ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల విజయోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీజేలు, డప్పు చప్పుళ్లతో కార్యర్తలు, నాయకులు నృత్యాలు చేశారు. రంగులు చల్లుకుంటూ ర్యాలీలు తీశారు. పటాకులు కాల్చి, విజయ సంకేతాలు చూపిస్తూ సంబురాలు చేసుకున్నారు.



ఇచ్చోడ : బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, నాయకుల సంబురాలు..

- ర్యాలీలు తీసిన కార్యకర్తలు, నాయకులు
- రంగులు చల్లుకుంటూ.. పటాకులు కాల్చుతూ..



రెబ్బెన : గోలేటిటౌన్‌షిప్‌లో పటాకులు కాలుస్తున్న టీబీజీకేఎస్ నాయకులు



నేరడిగొండలో సంబురాలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## బోథ్‌లో..

గుడిహత్నూర్, డిసెంబర్ 3 : బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు గుడిహత్నూర్ మండల కేంద్రంలో ఆదివారం రాత్రి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. పటాకుల మోత, నాయకుల నినాదాలతో మండల కేంద్రం మార్మోగిపోయింది. డీజే, నృత్యాలతో ర్యాలీ తీశారు. అనంతరం శివాలయంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. కిలోమీటర్ వరకు నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



శివాలయంలో పూజలు చేస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

# ఘనంగా రావుల మల్లన్న బోనాలు

*దహెగాంలో ఆదివారం రావుల మల్లన్న బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. యేటా కార్తీక పౌర్ణమి తర్వాత వచ్చే మొదటి ఆదివారం బోనాలను జరుపడం ఆనవాయితీ. దహెగాం, పెంచికల్‌పేట, బెజ్జూర్, కాగజ్‌నగర్, సిర్పూర్, భీమిని, కన్నెపలి బెల్లంపల్లి, వేమనపల్లి, మందమర్రి తదితర మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఎస్ఐ సనత్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు చర్యలు తీసుకున్నారు.*

\- దహెగాం, నవంబర్ 3



బోనాలు సమర్పిస్తున్న భక్తులు

## పరవశించిన సత్యదేవుని సన్నిధి

దండేపల్లి, డిసెంబర్ 2 : మరో అన్నవరంగా పేరుగాంచిన గూడెం సత్యదేవుని సన్నిధి ఆదివారం భక్తులతో పరవశించిపోయింది. కార్తీక మాసం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకున్నారు. కాగా, ఆదివారం సుమారు 300కు పైగా జంటలు శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. వేల సంఖ్యలో భక్తులు దైవ దర్శనం చేసుకున్నారు. ఆలయ ఈవోతో పాటు సిబ్బంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.



సత్యదేవుడిని దర్శించుకుంటున్న భక్తులు

## కౌంటింగ్ హాల్‌ను సందర్శించిన కలెక్టర్

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 3 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టీటీడీసీ కేంద్రంలో శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. ఇందులో భాగంగా ఆదిలాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల కౌంటింగ్ హాళ్లను సందర్శించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి కౌంటింగ్ హాల్‌ను సందర్శించి, బందోబస్తు పర్యవేక్షించారు.



కౌంటింగ్ హాల్‌కు వెళ్తున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్